అనాధ విద్యార్థులకు సిద్ధమైన సైకిళ్లు

పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బాడంగి: అమెరికాకు చెందిన వసుదైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ వారి ఆర్థిక సాయంతో కొనుగోలు చేసిన సైకిళ్లు సిద్ధంగా ఉన్నాయని ప్రత్యేక ఉపాధ్యాయుడు పొల్లు ఈశ్వరరావు వీటిని బొబ్బిలి, గజపతినగరం, సాలూరు నియోజక వర్గంలోని ఎంపిక చేసిన పాఠశాలలో చదువుతున్న దూరప్రాంతం నుండి పాఠశాలకు నడిచి, ఆటోలో వస్తున్న అమ్మా, నాన్న లేని అనాధ విద్యార్థులకు సోమవారం బొబ్బిలి నియోజకవర్గం శాసన సభ్యులు బేబీనాయన, వి.కె యూనివర్సల్ ఫ్యామిలీ డైరెక్టర్ రెళ్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. 6లక్షలు విలువగల 100 సైకిల్స్ అందులో 50 మంది బాలికలు 50 , మంది బాలురకు జడ్పీ పాఠశాల బాడంగిలో పంపిణీ చేయనున్నారని ప్రత్యేక ఉపాధ్యాయుడు ఆయన తెలిపారు.

నిస్వార్థ సేవ అమూల్యమైనది

శ్రీగురుదేవ ట్రస్టును అభినందించిన కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-కొత్తవలస (విజయనగరం): ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా చేసే సేవ ఎంతో విలువైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. శ్రీ గురుదేవ ఛారిటబల్ ట్రస్ట్ ద్వారా దాని వ్యవస్థాపకులు జగదీష్ బాబు చేస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు. కొత్తవలస మండలం మంగళంపాలెంలోని శ్రీ గురుదేవ ఛారిటబుల్ ట్రస్టును జిల్లా కలెక్టర్ అంబేద్కర్ శనివారం సందర్శించారు. ఇక్కడ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని, 50 పడకల ఆసుపత్రిని, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, నిర్మాణంలో ఉన్న కేన్సర్ ఆసుపత్రిని పరిశీలించారు. ఆయా విభాగాల గురించి జగదీష్‌బాబు వివరించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, వివిధ కృత్రిమ అవయవాలకోసం వచ్చిన దివ్యాంగులతో కలెక్టర్ ముచ్చటించారు. ట్రస్టు ద్వారా వారికి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అనంతరం పలువురు విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలను, వినికిడి యంత్రాన్ని, పేదలకు తోపుడు బళ్లను ట్రస్టు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు, పేదలకు గురుదేవ ట్రస్టు ద్వారా నిస్వార్థంగా సేవలు అందుతున్నాయని అన్నారు. సుమారు 27 ఏళ్లుగా ఎంతో విలువైన సేవలను అందిస్తున్న జగదీష్‌బాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సహనం, ఓర్పుతోపాటు మానవత్వం మూర్తీభవించినప్పుడు మాత్రమే ఇంతటి అమూల్యమైన సేవలను సమాజానికి అందించగలగమని అన్నారు. సమాజ సేవ కూడా మహా యజ్ఞం లాంటిదని, అడ్డంకులను సృష్టించేందుకు కొంతమంది ప్రయత్నించినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. సేవ చేయడానికి కూడా సాహసం, ధైర్యం కావాలని అన్నారు. ఎంతోమంది పేదలు, దివ్యాంగులు, రోగులు ఇతర జిల్లాల నుంచి సైతం సహాయం కోసం ట్రస్టుకు రావడం, దానిపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాజానికి అత్యంత విలువైన సేవలను అందిస్తున్న శ్రీ గురుదేవ ఛారిటబుల్ ట్రస్టుకు దేశవ్యాప్తంగా గొప్ప గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ట్రస్టు వ్యవస్థాపకులు రాపర్తి జగదీష్‌బాబు మాట్లాడుతూ, సంస్థ ప్రస్థానాన్ని వివరించారు. గత 27 ఏళ్లనుంచి ఇప్పటివరకు సుమారు 2,50,000 మందికి కృత్రిమ అవయవాలను అందించామని తెలిపారు., ప్రపంచంలోనే అత్యంత చౌకగా, నాణ్యతతో కూడిన కృత్రిమ అవయవాలను తాము తయారు చేస్తున్నామని చెప్పారు. ట్రస్టు ఎదుగుదలకు సహకారం అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోనే 100 పడకలతో తొలి కేన్సర్ ఆసుపత్రిని తమ ట్రస్టు నిర్మిస్తోందని తెలిపారు. ఈ ఆసుపత్రిని డిసెంబరు 20న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. తాసిల్దార్ టి.నీలకంఠరావు, ఎంపిడిఓ ఎస్.రమణయ్య, చింతలపాలెం సర్పంచ్ మాకిన సీతారాంపాత్రుడు, ఆసుపత్రి సిఈఓ డాక్టర్ రాఘవేంద్రరావు తదిరులు పాల్గొన్నారు.

తీర్మాణం లేని పనులు చేస్తే న్యాయపోరాటమే...!

24 పంచాయతీ సర్పంచ్‌ల హెచ్చరిక

విశాలాంధ్ర-జామి: గ్రామాలలో అభివృద్ధి పేరుతో ఇటీవల పల్లె పండగ కార్యక్రమాలను నిర్వహించారని, పంచాయతీ తీర్మాణం లేకుండా పనులు చేస్తే ఊరుకునేదిలేదని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని మండలంలోని 24 పంచాయతీల సర్పంచ్‌లు హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి సబ్బవరపుఅరుణల ఆద్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లంతా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముందుగా జెడ్‌పిటిసి సరయు మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వం ఇష్టానుసారంగా, నిభంధనలను పాటించకుండా పనులు చేసేందుకు సిద్ధమయిందని ఆరోపించారు. ఈవిషయమై తాము జిల్లా పరిషత్ సమావేశంలో సైతం ప్రస్తావించామన్నారు. పంచాయతీల ఆమోదం లేకుండా పక్కదారిలో పనులకు తీర్మాణాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. వెండార్ విదానం అనేది కేవలం మెటీరియల్ సప్లయర్‌గా చూడాల్సి వుందని, అదికూడా పంచాయతీ ఆమోదించాల్సి ఉందని తెలిపారు. చింతాడ సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆగస్టు 23న గ్రామ సభల ద్వారా పంచాయతీల తీర్మాణం చేసిన పనులు కాకుండా అధికారులు ఇతర పనులను ఏవిదంగా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. తీర్మాణాలను అధికారులే చేస్తే ఇక పంచాయతీలు ఎందుకని అన్నారు. ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోందని, ఇదే విధానం కొనసాగితే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. వైసీపీ సీనియర్ నేత, శజరికిపాలెం సర్పంచ్ గుడివాడరాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దొంగలముఠా మాదిరిగా అడ్డదారుల్లో వ్యవహరిస్తోందని అన్నారు. గ్రామాభివృద్ధి పేరుతో దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తోందని, ఇది ముమ్మాటికీ చాలా తప్పుడు విదానమన్నారు. అనంతరం ఎంపిడివోకు పంచాయతీల వారీగా సర్పంచ్‌లు వినతి పత్రాలను సమర్పించారు. ఈసమావేశంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కిలారి సూర్యారావుతోపాటు మిగిలిన గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి : తహశీల్దార్ శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, శ్రీ ఎం.శ్రీను అధ్యక్షతన ధాన్యం సేకరణ 2024-25 కు సంబంధించి రైస్ మిల్లర్లు ప్రాధమిక సహకార సంఘాలు కార్యదర్శిలు తో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ధాన్యం సేకరణ లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని బొబ్బిలి కి సంబందించిన మిల్లర్లు అందరు గోనె సంచులను సిద్ధం చేసుకొని, సంబందిత ప్రాధమిక సహకార సంఘాలు కార్యదర్శులకు అందజేయవలసినదిగాను మరియు మిల్లర్లు అందరు నవంబర్ 10వతేది లోగా బ్యాంకు గ్యారంటీలు అందజేయాలని కోరారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలుకు అందరు మిల్లర్లు సహకరించాలని ఆదేశించారు. సహకరించవలసినదిగా ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ ఉప తాసిల్దార్ రెడ్డి సాయికృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం : తహశీల్దార్

విశాలాంధ్ర-గుర్ల: భూరీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు ఏమైనా భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిం చినందుకు గ్రామసభలు నిర్వహిస్తు న్నామని. ఉప తాసిల్దార్ నారాయణమ్మ తెలిపారు. శనివారం పాలవలస, నల్లచెరువు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు సభలో ఆమె మాట్లాడుతూ మోటేషన్, అడంగల్ కరెక్షన్, భూమిహద్దులు మారిన, ఖాతా నెంబర్లు, పట్టాదారుడు వివరాల్లో తప్పులు ఉంటే సరిదిద్దుతామని అన్నారు. రైతులు సమస్యలపై వినత పత్రాలు అందజేయవచ్చు అని అన్నారు. ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ భూ రిసర్వే సమస్యలు తక్షణమే పరిష్కరించే దశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి,మండల ఉప సర్వే శివ, గ్రామ సర్వేయర్ అమృత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీతం లో పట్టభద్రులకు అవసరమైన నైపుణ్యాలు, వ్యూహాలపై కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో "గ్రాడ్యు యేట్స్ కోసం అవసరమైన నైపుణ్యాలు మరియు వ్యూహాలు" అనే అంశంపై అవగాహన కల్పించేదుకు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెంగళూరుకు చెందిన వి.ఎన్.చైతన్య, సీనియర్ క్వాలిటీ ఇంజనీర్, ఓపెన్ టెక్స్, హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, "తరగతి గదుల్లో నేర్చుకునే సూత్రాలు వాస్తవ ప్రపంచంలో వినియోగించే నైపుణ్యాల మధ్య ఉన్న అంతరాన్ని తొలగించడానికి అవసరమైన నైపుణ్యాలు చాలా కీలక మన్నారు విద్యార్థులు తమ భవిష్యత్తులో ముందడుగు వేయాలంటే ఈ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశి భూషణరావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు, కెరీర్ లక్ష్యాలను నిర్ధారించుకోవడంలో సహాయపడుతుందని తెలిపారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై మరింత అవగాహన కల్పిస్తుందని, గ్రాడ్యుయేట్స్ కి ఉన్నత స్థాయి ఉద్యోగావకాశాలను సులభతరం చేస్తుందని" పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.వేణు మాధవ రావు మాట్లాడుతూ, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో అవసరమైన ప్రస్తుత నైపుణ్యాలను నేర్చుకుంటారన్నారు. ఇది వారి ప్రాక్టికల్ జ్ఞానాన్ని పెంచడానికి , కెరీర్ యొక్క ప్రారంభ దశలోనే శక్తివంతమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో దోహదపడుతుందన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి..

విశాలాంధ్ర-చీపురుపల్లి : స్వచ్ఛంద రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుధీర్ అన్నారు. శనివారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో సుమారు 20 మంది యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వారిని ఉద్దేశిస్తూ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేయగలరని అన్నారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, డాక్టర్ ఎంపీపీ నాయక్, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ ఎం వి సత్యనారాయణ, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిఆర్వో కు శుభాకాంక్షలు తెలుపుతున్న తహశీల్దార్

విశాలాంధ్ర-తెర్లాం: విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినటు తెర్లాం తాసిల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. బాధ్యతలు శ్వీకరించిన శ్రీనివాస మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదుకు సిద్ధంకండి

చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలం గర్భంలో యువ నాయకులు తాడ్డే చంద్రశేఖర్ ఇంటీ దగ్గర తెలుగుదేశం పార్టీ సభ్యత్వ సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ 26వ తేదీ శనివారం నుండి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలు ప్రారంభం అయ్యాయన్నారు. ప్రతి గ్రామంలో అత్యధిక పార్టీ సభ్యత్వాలు ప్రక్రియ జరిగేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. మన యువ నేత నారా లోకేష్ ఆలోచన విధానంతో నూతనంగా రూపొందించబడిన సభ్యత్వ నమోదులో మహిళలు, యువకులు, సీనియర్ల అందరూ పాల్గోవాలని కోరారు.రాష్ట్రంలో చీపురుపల్లి నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు కావాలనిఆయన అన్నారు. అత్యధిక సభ్యత్వ నమోదును నారా లోకేష్ బాబుకు బహుమతిగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు.100 రూపాయలతో సభ్యత్వ నమోదవుతుందని అన్నారు.కార్యకర్త కుటుంబ సౌకర్యార్థం ప్రమాదంలో మరణించిన వారికి 5 లక్షలు రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందని. అదేవిధంగా మరణించిన ప్రతి సభ్యత్వం పొందిన కార్యకర్తకు మట్టి ఖర్చుల నిమిత్తం 10వేలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పార్టీ శాశ్వత సభ్యత్వం నమోదులో భాగంగా లక్ష రూపాయలు చెల్లించి జీవితకాలం టి డి పి సభ్యత్వ%శీ% తీసుకోవచ్చునన్నారు. ఈ విధంగా వచ్చిన డబ్బుతో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండే విధంగా ఖర్చు చేస్తామని చెప్పారు. పేద విద్యార్థుల చదువులకు అనారోగ్యం వస్తే కుటుంబానికి ఆసరా ఇవ్వడానికి. తదుపర ఖర్చుల నిమిత్తం ఉపయోగిస్తారని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచించే మన చంద్రన్న చరిష్మా నుండి పుట్టిన సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం ప్రతి నలుగురిలో ఒకరు టిడిపి సభ్యునిగా ఉండే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్దామని శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం మాజీ ఇన్చార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు కోట్ల మోతి నాయుడు, తాడ్డే చంద్రశేఖర్, ఎం సుబ్బరాజు, కే ధనంజయ, మండల రామ్మోహన్ నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విజినిగిరి శ్రీనివాసరావు, మెరకముడిదాం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు మండల బిజెపి అధ్యక్షులు సరిది రామునాయుడు చీపురుపల్లి, గరివిడి,గుర్ల మండల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి : బాలాజీ

విశాలాంధ్ర-వేపాడ: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ అన్నారు.శనివారం శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లక్కవరపుకోటలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త వంద రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటే రూ.5 లక్షల రూపాయల వరకు జీవిత బీమా ఉంటుందన్నారు. నేటి నుండే నుంచి 2 నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకొని పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పేపర్ మండల పార్టీ అధ్యక్షుడు గోంప వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, ఎల్ కోట మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వర రావు, ఎల్ కోట మాజీ ఎంపీపీకొల్లి రమణమూర్తి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో అలరించిన పోలీసు డాగ్స్ విన్యాసాలు : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండ్లో అక్టోబరు 26న నిర్వహించిన "ఓపెన్ హౌస్' కార్యక్రమంలో పోలీసు డాగ్స్ లప్పీ, రుబీ విన్యాసాలు పాఠశాల విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమంలో పోలీసు డాగ్స్ విధి నిర్వహణలో ఎలా క్రమశిక్షణతో వ్యవహరిస్తాయో, హ్యాండలర్స్ కమాండ్స్ అనుగుణంగా ఏవిధంగా సెల్యూట్, మార్చ్, కూర్చోవడం, రోలింగు చేస్తాయో ప్రత్యక్షంగా పోలీసు డాగ్స్ తో చేయించగా, విద్యార్థులు ఎంతో ఆసక్తితో గమనిస్తూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. నేర స్థలంలో నిందితుడి చెమట వాసన బట్టి, ఎంత మందిలో ఉన్న సదరు వ్యక్తిని ఏవిధంగా డాగ్ గుర్తిస్తుందోనన్న విషయాన్ని విద్యార్థులకు వివరించి, డాగ్ లప్పీ చేసిన డిమాన్స్ట్రేషను విద్యార్థులను ఆకట్టుకుంది. అదే విధంగా బాంబులు, ఎక్స్ప్లోజివ్ ఐటమ్స్ ను ఏవిధంగా ట్రాక్ చేస్తుందన్న విషయాన్ని డాగ్ రుబీ చేసిన డిమాన్స్ట్రేషను కూడా విద్యార్థులను ఆకట్టుకుంది. డాగ్స్ విన్యాసాలు చేసినంతరసేపు విద్యార్థులు ఎంతో ఆసక్తితో గమనిస్తూ, కేరింతలు కొడుతూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. వీటితోపాటు విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పట్ల, వారు నిర్వహించే విధులపట్ల ఆసక్తి కలిగించే విధంగా 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని జిల్లా పోలీసుశాఖ నిర్వహించింది. సబ్ ఇన్స్పెక్టరుయూనిఫాంతో ఉన్న మేల్, వుమన్ ఎస్ఐ కటౌట్లు ఓపెన్ హౌస్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేయగా, విద్యార్థులు వాటితో ఫోటోలను ఎంతో ఉత్సకతతో దిగి, తాము నిజంగా పోలీసుశాఖలో ఉద్యోగం పొంది, యూనిఫాం ధరించినట్లుగా ఆనందాన్ని వ్యక్తం చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో నకిలీ పట్టాలు తయారుచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధిలో ఉన్న పలు ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపైన. ప్రభుత్వ చెరువుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో గ్రావెల్ ను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. శనివారం బొబ్బిలి ప్రాంతంలో జరుగుతున్న భూకబ్జాలపై మండల తహసీల్దార్ ఎం శ్రీను కి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ. నిన్న మిలటరీ కాలనీ పక్కన ఉన్నటువంటి చెరువునుకబ్జా చేసినటువంటి బిఆర్ఎస్ ప్రాపర్టీస్ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో పత్రికా ముఖంగా తెలియజేయాలని. బి ఎస్ ఆర్ ప్రాపర్టీస్ యాజమాన్యం వేసిన వెంచర్ల లో చాలా అవకతవకులు ఉన్నాయని వీటిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అలాగేప్రభుత్వ చెరువుల్లో గ్రావెల్ ను తరలించిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోటి చెరువు పూర్తి విస్తీర్ణం గుర్తించి. కోటి చెరువు.మరియు . చీపురుభంద. అమ్మి గారి కోనేరు గట్టు. బైరి సాగరం పలు ప్రభుత్వ చెరువుగట్టుల పైన నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని. ఇందిరమ్మ కాలనీలో నకిలీ ఇళ్ల స్థలాల పట్టాలను రద్దుచేసి. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తున్న వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల స్థలాలు ఆక్రమణలు చేసి ఇల్లు నిర్మాణాలు చేపట్టి. ఆ స్థలాలను లక్షలాది రూపాయలకు అమ్ముతున్నారని ఈ వ్యవహారంపై తహశీల్దార్ ఎం శ్రీను సంబంధిత శాఖ అధికారులు తో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి దొంగ పట్టాలు తయారుచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పాల్గొన్నారు.

50 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-రామభద్రపురం : అక్రమంగా తరలిస్తున్న 50 మద్యం సీసాలను పట్టుకొని సీజ్ చేశామని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు అన్నారు. ఆయన తెలిపిన వివరా ప్రకారం పాత గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మండల కేంద్రంలో గాంధీబొమ్మ కూడలి వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండడంతో అతను తనిఖీ చేయగా అతని వద్ద 50 మద్యం సీసాలు పట్టు పడ్డాయని అన్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ ఛైర్మన్ శ్రీను

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజయనగరం ఆర్ఆర్ఆర్ జుయిలర్స్ వారు ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం చీపురు పల్లి పట్టణంలో జ్యువలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరబద్ర స్వామి, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జ్యువలరీ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ జ్యువలరీ ఎగ్జిబిషన్ 26, 27, 28, తేదీ లు మూడు రోజులు ఉం టుందని అన్నారు. మహిళ లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష వైస్సార్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీ, పతివాడరాజారావు, ఇప్పిలి గోవింద, కోరు కొండ దాలయ్య, గవిడి సురేష్, గిరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు,ఆర్ఆర్ఆర్ జ్యువలరీ ప్రొప్రైటర్ రామపండు, వైశ్యవర్తక సంఘం ప్రతినిధులు, మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా శ్రీనివాసమూర్తి బాధ్యతలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా రెవెన్యూ అధికారిగా ఎస్ శ్రీనివాస మూర్తి శనివారం కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పని చేసిన ఎస్.డి.అనిత శనివారం బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. శ్రీనివాస్ మూర్తి గతంలో విజయనగరం ఆర్డీవో గా, విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా, ఇటీవల కాలం వరకు సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా పనిచేశారు. డి.ఆర్.ఓ.గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసమూర్తి కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న డిఆర్ఓ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: జిల్లా రెవెన్యూ అధి కారిగా జిల్లాకు విచ్చేసిన శ్రీని వాసమూర్తి దంపతులు శని వారం శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భం గా చదురు గుడికి విచ్చేసిన శ్రీనివాస మూర్తి దంపతులకు దేవస్థానం ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు బంటుపల్లి వెంకటరావు శ్రీనివాసమూర్తికి కండువాతో సత్కరించించారు. వేదపండితాశీర్వనం అనంతరం దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు ఆ దంపతులకు అమ్మవారి చిత్రపటం, ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల వారోత్సవాలు

విశాలాంధ్ర శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలం కొట్టాం గ్రామం లో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాల ఎందు పోలీసు అమరవీరుల పోరాటంలో భాగంగా మావోయిస్టులు దాడిలో చనిపోయిన కీర్తిశేషులు చిట్టి పంతులు చిరంజీవి పోలీస్ కానిస్టేబుల్ చదువుకున్న కొట్టాం పాఠశాలలో వారిని చేసుకుంటూ మరణించిన కానిస్టేబుల్ కు శ్రద్ధాంజలి ఘటించి సర్కిల్ ఇన్స్పెక్టర్ వియన్ మూర్తి వారి సేవలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు విధుల గురించి వారి అంకిత భావం మరియు ఉద్యోగ నిర్వహణ గురించి సమాజానికి చేస్తున్న సేవలు గురించి వివరించే విద్యార్థులలో సామాజిక స్పృహ కలిగించారు కార్యక్రమంలో సిఐ వివిన్ మూర్తితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

అట్టాడ భూ ఆక్రమణపై సర్వే

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ రెవెన్యూలో ఉన్న భారీ లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి ఉందని విశాలాంధ్ర ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు లేఅవుట్‌లో వాస్తవ భూమిని, ప్రభుత్వ భూమిని గురించేందుకు జిల్లా స్థాయి సర్వేయర్‌లను అధికారులు నియమించారు. వీరితోపాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది శనివారం సర్వేలో పాల్గొన్నారు. లేఅవుట్ యాజమాన్యం తరుపున ప్రతినిధులు ఈసర్వేకు సహకరించారు. ఎట్టకేలకు జిల్లా స్థాయి సర్వేయర్‌లతో సర్వే చేయించడం పట్ల అట్టాడ గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లేఅవుట్‌లో ఉన్న 5ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

టిడ్కో లబ్ధిదారులకు సంపూర్ణ సదుపాయాలు కల్పించాలి : కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : టిడ్కో గృహ సముదాయాల వద్ద మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు సంపూర్ణ సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శనివారం సోనియా నగర్, సారిపల్లి ప్రాంతాలలో ఉన్న టిడ్కో గృహ సముదాయాలు వద్ద ఆయన పర్యటించారు. టిడ్కో అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు మార్గాలు చూపారు. సోనియా నగర్ వద్ద ఏర్పాటు చేసిన సీవేజ్ ప్లాంట్ ను పరిశీలించారు. టిడ్కో గృహ సముదాయాలకు వెళ్లే 30 అడుగుల సిసి రోడ్డును త్వరితి గతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అక్కడ నివసిస్తున్న కొంతమంది గృహస్థులతో స్థాని కంగా ఉన్న సమస్యలు ఏవైనా ఉన్నాయాని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల వద్ద చిన్న చిన్న పనులు తప్పా నివాసయోగ్యానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కావున త్వరితగతిన గృహ లబ్ధిదారులు కేటాయించిన గృహాలకు చేరుకుని నివశించాలన్నారు. ఇందుకోసం గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో డిఇ శశిధర్, ఏఈ రాజీవ్ గాంధీ, టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, ఏఈ కే. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
ఆదివారం 27, అక్టోబర్ 2024

రామభద్రపురం ఎన్నారై లో ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-రామభద్రపురం: ఎన్టీఆర్ ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడారు. చుట్టుపక్క ప్రాంతాల ప్రజలందరూ ఈ ఎన్టీఆర్ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏ చిన్న కష్టం వచ్చినా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు. ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంచి ప్రవర్తనకై రౌడీ షీటర్లకు కౌన్సిలింగు చేయాలి : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు, ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను ప్రతీ శనివారం పోలీసు స్టేషనుకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, నిర్వర్తించే పనులు, ప్రస్తుతవారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలన్నారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని, మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని, నేర ప్రవృత్తిని విడనాడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ రకాల బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను కూడా స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సి.సి.టి.ఎన్.ఎస్.లో నిక్షిప్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

ధాన్యం రైతుల రవాణా చార్జీల చెల్లింపులో జాప్యం

ఎఆర్‌పేట సొసైటీలో దాదాపు 600మందికి అందని చెక్కులు

విశాలాంధ్ర-జామి : మండలంలోని ధాన్యం రవాణా డబ్బులు కోసం అన్నంరాజుపేట సొసైటీ పరిధిలోని రైతులు ఎదురు చూస్తున్నారు. 2021లో ధాన్యం రవాణా చేసిన రైతులకు ప్రభుత్వం రవాణా చార్జీలను విడుదల చేసింది. ఈనగదును పిఎసిఎస్‌లు ఆయా రైతులకు చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నారు. అన్నంరాజుపేట సొసైటీకి దాదాపు 7లక్షల వరకు నిధులు వచ్చాయి. దాదాపు 800మంది వరకు రైతులకు చెల్లింపులు చేయాల్సి వుండగా ఇప్పటి వరకు దాదాపు 200మంది వరకు దాదాపు 2లక్షల వరకు నగదును పంపిణీ చేసారు. మిగిలిన వారికి రోజులు గడుస్తున్నా ఇవ్వకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై సొసైటీ సిఇవో గురువులను వివరణ కోరగా తాను హైకోర్టు పనిమీద విజయవాడ రావడంతో చెక్కుల పంపిణీలో జాప్యం అవుతోందని, త్వరలోనే పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు.

పాలవలసలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పాలవలసలో సర్పంచ్ పొట్నూరు కనకమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని కాలువల పూడికతీత పనులు ముమ్మరంగా చేపట్టారు ముందు జాగ్రత్త చర్యలో ఎటువంటి అంటూ వ్యాధులు ప్రభల కుండా తగు జాగ్రత్తలు తీసుకొని వాటర్ ట్యాంక్ లో కోరినేషన్, బ్లీజింగ్ వంటి ముందుతు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుధ్య పనులును పరివేక్షిస్తున్న ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, పంచాయతీ కార్యదర్శి చిన్నారావు, సచివాలయం సిబ్బంది తదితరు ఉన్నారు.

చామలాపల్లి రెవెన్యూ గ్రామసభలో 39 వినతులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని చామలాపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన రెవిన్యూ రీ సర్వే భూ సమస్యల పరిష్కార గ్రామ సభలో 39 వినతలు అందాయని విఆర్ఓ దేక్క ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి జాయింట్ ఖాతాల (ఎల్ పి ఎం ఎస్) సమస్యలపై రైతుల నుండి 26 దరఖాస్తులదాయని అన్నారు. ఖాతాల్లో సర్వే నంబర్లు తప్పుగా నమోదయ్యాయని నలుగురు రైతుల నుండి, నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలకు 9మంది రైతుల నుండి దరఖాస్తులదాయని తెలిపారు. ఈ దరఖాస్తులను ఉన్నతాధి కారులకు పంపించి రైతులు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తవలస మాజీ ఎంపీపీ రాజన్న దశదినకర్మలో ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ/ కొత్తవలస : కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ పోలమరశెట్టి రాజన్న దశదినకర్మ(పెదకర్మ) కార్యక్రమంలో శృంగ వరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీకి కొత్తవలస మండలం నాయకులకు రాజన్న మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. స్వర్గీయ మాజీ మంత్రివర్యులు కోళ్ళ అప్పలనాయుడుతో కుటుంబ సభ్యుడిగా మెలిగారని గుర్తుచేసారు. కార్యక్రమంలో శృంగవరపుకోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు గోరపల్లి రాము, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి అప్పారావు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక జిల్లా అంతటా ఒకే తవ్వకపు ధర ...

కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం,: ఇసుక తవ్వకపు ధర జిల్లా అంతటా ఒకేలా ఉండేలా జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. శనివారం కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఇసుక సరఫరా జిల్లా స్థాయి సమావేశం జరిగింది. స్టాక్ పాయింట్ వద్ద ఇసుక తవ్వకపు ధర టన్ను కు 425/-గానూ నేరుగా రీచ్ వద్ద తీసుకునే వారికి 150 రూపాయలు గానూ ధరను నిర్ణయించారు. దీనికి ఎటువంటి సీనరేజి లేదని, రవాణా ఛార్జీలను మాత్రమే లబ్ధిదారులు చెల్లించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్త విధానం లో జిల్లాలో ఇసుక పై టన్ను కు 150 రూపాయలను తగ్గించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బొబ్బిలి, కొత్తవలస, డెంకాడ వద్ద ఉన్న స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరా లను ఏర్పాటు చేసి వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు కనెక్ట్ చేయాలని ఆదేశించారు. తూనిక యంత్రాల వద్ద గట్టి నిఘ ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జె.సి సేతు మాధవన్, చీపురుపల్లి, బొబ్బిలి ఆర్.డి.ఓ లు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సరితా, రవాణా ఉప కమీషనర్ మణి కుమార్, మైన్స్ డి డి మోహన్ రావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ వ్యాపార లావాదేవీలు సులభతరంగా నిర్వహించుకోవాలి

విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్ విధానంలో వ్యాపార లావాదేవీలు సులభతరంగా నిర్వహించుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య వ్యాపారస్తులకు సూచించారు. శనివారం స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ విధానంపై నగర స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. నల్లనయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆన్లైన్ విధానం ద్వారా అమ్మకాలు కొనుగోలు విస్తృత పరుచుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని అన్నారు. ఇందుకోసం నూతన విధానం అమల్లోకి వచ్చిందని దీని ద్వారా సులభతరంగా కొనుగోలు అమ్మకాలను సాగించుకోవచ్చని చెప్పారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి చేసిన సరుకులు, ఉత్పత్తులను ఆన్లైన్ విధానంలో అమ్మకాలు సాగించుకోవచ్చు అని చెప్పారు. ఓఎన్ డిసి నెట్వర్క్ లో సులభతరంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు అన్నారు. తద్వారా వ్యాపారాలను విస్తృత పరుచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం డిడి మధుసూదన్ రెడ్డి, మెప్మా ఇన్చార్జి పిడి కే శ్రీనివాసరావు, టిపిఆర్ఓ సింహాచలం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు వెంకటాచలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ ముచ్చు రామలింగేశ్వర రావు, హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బాలాజీ వస్త్ర మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు అండగా ఉంటా

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాంప్రసాద్

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అన్ని విధాల వారి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. బి. ఏ.రాంప్రసాద్ భరోసా ఇచ్చారు. శనివారం లక్కవరపుకోటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ముందుగా లక్ష రూపాయలు కట్టి ఆయన శాశ్వత సభ్యత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తకు పట్టం కట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈరోజు నుంచి రెండు నెలలపాటు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త వంద రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేయించుకుంటే 5 లక్షల రూపాయల వరకు బీమా సదుపాయం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

పోలీసు పిల్లలు, పోలీసు ఉద్యోగులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు ఉద్యోగులు, పోలీసు ఉద్యోగుల పిల్లలకు జిల్లాపోలీసు కార్యాలయంలో వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పోలీసు ఉద్యోగులు, పోలీసు ఉద్యోగుల పిల్లలకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత పర్యవేక్షణలో నిర్వహించా మన్నారు. పోలీసు ఉద్యోగులకు 'చాలెంజస్ టూ పోలీసు ఇన్ ది ప్రెజెంట్ ఎన్విరాన్మెంట్' అనే అంశంమీద వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించగా, పోలీసు ఉద్యోగుల పిల్లలకు 'రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబరు క్రైం' అనే అంశం మీద వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా మొదటి ముగ్గురిని ఎంపిక చేస్తామని, వారికి ప్రోత్సాహక బహు మతులు, సర్టి ఫికేట్స్ ను అమర వీరుల ముగింపు కార్యక్రమంలో అంద జేస్తామని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని, అక్టోబరు 29 బొబ్బిలి, విజయనగరం, చీపురుపల్లి సబ్ డివిజన్స్ పరిధిలో 'పోలీసుల త్యాగాలు' అన్న అంశం మీద సెమినార్స్ నిర్వహిస్తామని, అక్టోబరు 30న ఉదయం జిల్లా కేంద్రంలో సమైక్యత పరుగు, సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీల నిర్వహణలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఆర్ ఎన్. గోపాల నాయుడు, ఆర్ఎస్ఐలు రామకృష్ణ, వర ప్రసాద్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణ సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

ఎంఈఓ జగదీశ్వర రావు

విశాలాంధ్ర-వేపాడ: పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రమ శిక్షణ సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి జి. జగదీశ్వరరావు అన్నారు. మండలంలోని వెల్దాం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల పరిసరాలు మరుగుదొడ్లు తరగతి నిర్వహణ ఎండిఎం పరిసర ప్రాంతాలు తరగతి గదిలో టిఎల్ఎం గోడ పత్రికలు విద్యార్థుల క్రమశిక్షణను విద్యార్థుల సామర్థ్యాలపై తెలుగు ఇంగ్లీషు లెక్కలు చతుర్విధ పరిక్రియలు వర్క్ బుక్స్ విద్యార్థుల తయారు చేసినటువంటి టీఎల్ఎం మొదలగునవి పరిశీలించారు .ఉపాధ్యాయులచే మోడల్ లెసన్ చెప్పించడం హెచ్.ఎం డెక్కా అర్జున్ మ్యాథ్స్ మోడల్ లెసన్ చెప్పారు. సహ ఉపాధ్యాయురాలు నవుదు రమాకుమారి తెలుగు 2వ తరగతికి సంబంధించి నబ్బు బిళ్ళ అనే పాఠంలో మోడల్ లెసన్‌గా చెప్పారు. పాఠశాల నిర్వహణకు సంబంధచి అన్ని రికార్డులను పరిశీలించారు. ఎండిఎం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నకు సంబంధించి రికార్డును అప్డేట్ చేయవలసిందిగా సూచించారు.అలాగే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సహ ఉపాధ్యాయురాలు నవుదు రమా కుమారి ఇద్దరు పిల్లలు అదే పాఠశాలలో 1వ తరగతి 5వ తరగతి తమ పాఠశాలలోనే చదివించడం శుభసూచికంగా పరిగణించవచ్చని తెలియజేశారు.పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

లెవెల్ 2లో కూడా ఉత్తమ ప్రతిభను కనపర్చాలి...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'నాలెడ్జ్ ఎస్సెస్మెంట్ టెస్ట్' లో స్థానిక రింగ్ రోడ్డు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నుండి 258, బ్రాంచ్ 2 నుండి 39 మంది మొత్తం 297 విద్యార్థులు లెవెల్ 1 కి అర్హత సాధించారు. లెక్కలు-102-9 సి హెచ్ ఎ టి-96 (బ్రాంచ్ 1 & 2) అని పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు ఈ పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయని వాటిలో మాట్స్ (గణితం)విభాగం నుండి 102 మంది విద్యార్థులు (ఫ్యాట్) విభాగం నుండి 99 మంది విద్యార్థులు(చార్ట్)విభాగం నుండి 96మంది విద్యార్థులు మొత్తంగా 297 (1&2 బ్రాంచ్స్ మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని, వీరంతా సెకండ్ లెవెల్ కు వెళతారని, ఈ విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు. అదేవిధంగా సెకండ్ లెవెల్ లో కూడా వీరంతా సెలెక్ట్ అయ్యి ఉత్తమ ప్రతిభను కనపర్చాలని పాఠశాల డీన్ల్ సూర్యచంద్ర, శ్రీ సత్యనారాయణ,వైస్. ప్రిన్సిపల్ విక్రమ్ విద్యార్థులను ఆశీర్వదించి అభినందన లు తెలియజేయడం జరిగింది. ఈ విద్యార్థులను మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర ఉపాధ్యాయ వర్గం కూడా ఆశీర్వదించి లెవెల్ టూ లో కూడా వీరంతా మంచి ప్రతిభను కనపరచాలని ఆకాంక్షించడం జరిగింది.

28న మండల అత్యావసర సమావేశం

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ : ఈ నెల 28న సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు(సతీష్) తెలిపారు.సోమవారం నిర్వహించే ఈఅత్యవసర సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశం వేపాడ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి జేడ్పిటిసి సేనాపతి అప్పలనాయుడు,వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వర రావు, దాయరి ముత్యాలమ్మ ఎంపీటీసీలు సర్పంచులు మండల పార్టీ పెద్దలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

పాఠశాలలు సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం,పాటూరు, గ్రామాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ పి బాలభాస్కర రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాసా మర్థ్యాలు పాఠశాల నిర్వహణ పాఠశాల పరిసరాలు టాయిలెట్స్ కిచెన్ గార్డెన్స్ మొదలగు విషయాలు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎమ్మెల్యే కోండ్రు మురళి

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ రాజాం టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే తన సభ్యత్వ నమోదును రెన్యువల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం లో పార్టీ సభ్యత్వాలను తెదేపా నేతలు అత్యధికంగా చేసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేవిధంగా అత్యధిక సభ్యత్వాల నమోదుచేసి రికార్డుస్థాయిలో నిలవాలని పిలుపునిచ్చారు. వందరూపాయల సభ్యత్వంతో ఐదులక్షల ప్రమాదభీమా దేశంలో ఎక్కడా లేదన్నారు.సహజ అమరణం అయితే పదివేలన్నారు.వారి కుటుంబ సభ్యుల కోసం విద్యా ,వైద్యం,ఉపాది కోసం తెదేపా సాయం అందిస్తాదన్నారు. అనంతరం రాజాం పట్టణం పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) బజార్ ను శనివారం నాడు ఎమ్మెల్యే ప్రారంభించారు.ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని ఎమ్మెల్యే అన్నారు. మహిళలు తయారుచేసిన పలు ఉత్పత్తులను పరిశీలించారు. మహిళలు ఇళ్ల వద్ద సొంతంగా తయారు చేసిన వస్తువులను మెప్మా బజార్ లో విక్రయానికి ఉంచారు. కుటీర పరిశ్రమల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను అందరూ కొనుగోలుచేసి, వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పొదుపు మహిళలకు అనేకపథకాలతో చేయూత నందిస్తున్నాయన్నారు. మెప్మా బజార్‌లో వస్త్ర, కథ, ఆభరణ్, ఆహా కేటగిరీలలో ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు,సుమల వెంకట మన్మధరావు,గురవాన నారాయణ రావు,పిన్నింటి మోహన రావు,గట్టి భాను, టంకాల కన్నం నాయుడు,సాశపు రమేష్ కుమార్,వంగా వెంకటరావు, దూబ ధర్మారావు,లచ్చు భుక్త కృష్ణమూర్తి, కర్నేన మహేష్, ముగడ శ్రీనివాసరావు, హరి, మరిపి జగన్ మోహన్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, సిబ్బంది తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కు ఎంపికైన పోలీసు స్కూలు విద్యార్థి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: గజపతి నగరం మండలం, పెదకాద హైస్కూల్ నందు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ - 17 అథ్లెటిక్స్ విభాగంలో హైజంప్ పోటీల్లో విజయనగరం పట్టణం కంటోన్మెంట్లో గల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం స్కూలులో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.జై గణేష్ ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయిలోజరిగే స్కూల్ గేమ్స్ మరియు అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 25న తెలిపారు.పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య, ఆర్ఎస్ఐ గోపాల నాయుడు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐవర ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పి.జై గణేష్ తో కలిసి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ - రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ విభాగంలోని హైజంప్ పోటీలకు ఎంపికైన పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థి పి.జై గణేష్ ను అభినందించారు. గణేష్ కు అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని ఆర్ఎస్ఐ గోపాల నాయుడును జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్కూలులో విద్యతోపాటు క్రీడలకు మరియు వ్యక్తిత్వ వికాశానికి అవసరమైన ప్రాధాన్యతను కల్పిస్తూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. నవంబరు 3, 4 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబర్చి, క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్.గోపాల నాయుడు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ వర ప్రసాద్, ఉపాధ్యాయులు రాజేంద్ర, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ చెరువులు, స్థలాలు ఆక్రమణపై తహశీల్దార్ కొరడా

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ చెరువులు స్థలాలు ఎవరైనా ఆక్రమణ చేసి కబ్జాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సంబంధిత శాఖ అధికారులు అనుమతి లేనిదే గ్రావెల్ తరలించకూడదని రాత్రి వేళల్లో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామని తాసిల్దార్ ఎం శ్రీను విలేకరులు తెలిపారు.పట్టణం ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద మిలటరీ కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ చెరువు లో నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ వేసి చెరువుల కబ్జాకు పాల్పడుతున్న బి ఎస్ ఆర్ ప్రాపర్టీ యాజమాని బురిడీ శంకర్రావు పై శుక్రవారం రాత్రి తహశీల్దార్ ఎం శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, విఆర్ఓ సురేష్ లతో సంఘటన స్థలానికి చేరుకొని చెరువు కబ్జాక పాల్పడిన బురిడీ శంకర్రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, విఆర్ఓ సురేష్ ,సంతు ఆధ్వర్యంలో ప్రభుత్వ చెరువు కబ్జాక పాల్పడితే కఠిన చర్యలు అంటే హెచ్చరిక బోర్డులు పెట్టారు. అక్రమంగా కంకర తరలిస్తున్న మున్సిపల్ ఉద్యోగి సోమేశ్వరరావు పైన తహశీల్దార్ ఎం శ్రీను ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరల గ్రావెల్ అక్రమ రవానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఓపెన్ హౌస్ అవగాహన సదస్సు కు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా స్థానిక డిఎస్పి పి.శ్రీనివాసరావు, పట్టణ సీఐ కె సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఓపెన్ హౌస్ అవగాహన కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. వేలసంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా తిలకించారు. ముఖ్యంగా డాగ్ షో బాగా ఆకట్టుకుంది. సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో సంఘ విద్రోహ శక్తులను అంతం చేయడానికి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆయుధాలు పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వివిధ స్కూలుకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ అంటే ఏమిటి..? పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రకాల విధులు, ట్రాఫిక్ కంట్రోల్ లో ఉపయోగించే పరికరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ, డాగ్ స్క్వాడ్, క్రైమ్ సీన్ కు సంబంధించిన పరికరాలు, రిసెప్షన్, ముఖ్యంగా అత్యధిక పరికరాలు మరియు ఆయుధాలు వాటిని చూపించడమే కాకుండా వాటి తాలూకా ఉపయోగాన్ని వివరించారు. ఎస్సై రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, ఏ ఎస్ ఐ భాస్కర్ రవు , రమణ, పోలి నాయుడు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు రైతుల పక్షపాతి

టీడీపీ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి

విశాలాంధ్ర-గుర్ల: గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ఉన్న రైతు సమస్యలను గ్రామ సభల ద్వారా శాశ్వత రంగా పరిష్కరించే విధంగా రైతుల వద్దకే అధికారులను తెప్పించే బృహత్తర కార్యక్రమం చేపట్టిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి తెలియజేశారు. మండలం పాలవలస గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొంటూ, గత ఐదు సంవత్సరాలుగా రైతుల సమస్యలపై దృష్టి పెట్టని గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ, ప్రస్తుతం రైతు సంక్షేమం కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు “ రైతు పక్షపాతి” అని కొనియాడారు. గ్రామ సభల ద్వారా రైతులకు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ గ్రామ సభలు ఒక మంచి అవకాశమని పేర్కొంటూ,ప్రతి రైతు సోదరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతు సోదరులందరికీ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వే ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు త్వరలో తమ ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు ఈ గ్రామ సభ ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటే గ్రామం సుభిక్షంగా ఉంటుందని తద్వారా రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటాయని నమ్మిన వ్యక్తి చంద్రబాబని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం వ్యవసాయ అభివృద్ధిలో ముందుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోయడమే వైసీపీ నాయకుల పనని, వారు అభివృద్ధి కన్నా విధ్వంసానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇటీవల గుర్ల మండల కేంద్రంలో అతిసారం ప్రబలడంతో కొంతమంది చనిపోయిన మాట వాస్తవమని, బాధితుల కోసం ప్రభుత్వం ఏ స్థాయిలో చేయాలో అంతా చేసిందని, కానీ సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి శవ రాజకీయాలు చేయడం దౌర్భాగ్యమైన విషయమని, 2019 24 మధ్య కాలంలో రాష్ట్రంలో సుమారు 14 చోట్ల అతిసారం ప్రభలడంతో అనేకమంది చనిపోయారని అప్పుడు ఇదే ముఖ్యమంత్రి ఇదంతా సహజమని మాట్లాడి ఈరోజు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేల్తే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షురాలు మండల హెచ్ డి టి నారాయణమ్మ, మండల సర్వేయర్ శివ పంచాయతి సెక్రటరీ చిన్నారావు గ్రామ రెవెన్యూ అధికారి చిరంజీవి,తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు భాస్కరరావు వల్లూరు పైడితల్లి, సంచాన అప్పలనాయుడు, వల్లూరు పైడినాయుడు, సుంకరి రామ్మూర్తి, సుంకరి శ్రీనివాస్, సుంకర గణేష్ కుమార్ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చదురు గుడి వద్ద నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా శనివారం రాత్రి పట్టణంలోని చదురు గుడి సాంస్కృతిక వేదిక పై డాక్టర్.భేరి రాధికా రాణి బృందం చే భరతనాట్య ప్రదర్శన లు భక్తులను ఆకట్టుకున్నాయి.అన్నమయ్య సంకీర్తన లకు నాట్యాభినయంచేసి ప్రేక్షకులను అలరించారు.అనంతరం పసుమర్తి సూర్య వరప్రసాదరావుభక్తిసంగీతం, కోరాడ రమేష్ ట్రాక్ ఆర్కెస్ట్రా ప్రదర్శనలు జరిగాయి.

నవంబర్ 1న స్టీల్‌ప్లాంట్ రక్షణకై జరిగే రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ పిడిఎస్ఓ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నవంబర్ 1న స్టీల్ ప్లాంట్ రక్షణకే జరిగే విద్యార్థి కాన్వెన్షన్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ఓ శనివారం నాయకులు పిలుపునిచ్చారు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కాంప్లెక్స్ వద్ద గల ఎల్ బి జి భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ బి రాకేష్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన ఉత్తరాంధ్ర ఆయువు పట్టు అయినా విశాఖ స్టీల్ ప్లాంట్ ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పనంగా అమ్మేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిపై మేధావులు అదేవిధంగా ప్రజలు ఆలోచించి తమ స్పందన తెలియజేయాలని కోరారు. ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని తెలిపారు. రోజుకు 21,000 ఉత్పత్తి కావాలని కానీ 6,000 టన్నులు కూడా ఉత్పత్తి చేయడం లేదని తెలిపారు. దీనికి కారణం ఉత్పత్తిలో కీలకమైన మూడు బ్లాస్ట్ ఫర్నెస్లలో లో రెండింటిని మూసి వేశారన్నారు. అదే విధంగా అనేక డిపార్ట్మెంట్లో ఉత్పత్తి నిర్వీర్యమైపోయిందని ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ని రక్షించాలని దీనిని సెయిల్లో విలీనం చేయాలని కోరుతూ నవంబర్ 1 తారీఖున ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రం నందు రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ జరగబోతుందని తెలిపారు. ఈ కన్వెన్షన్ కు జిల్లాలోని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన నిర్ణయాన్ని మన రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వం ,ప్రతిపక్ష పార్టీ వైసిపి అన్ని మూకుమ్మడిగా సమర్థిస్తున్నాయని విమర్శించారు. ప్లాంట్లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు అదే విధంగా ప్లాంట్ కి అనుసంధానంగా బయట పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికుల, ప్రజల భవిష్యత్తును ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాకట్టు పెడుతున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మికుల ఆవేదనను అదేవిధంగా ఉత్తరాంధ్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక తీసుకోవాలని కోరారు. అదే సందర్భంలో ప్లాంట్ కు సొంత గనులు కేటాయించి లాభాల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ , పిడిఎస్ఓ అధ్యక్షులు సోమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్ శిరీష జిల్లా కమిటీ సభ్యులు సోమేశ్, భారతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం బొబ్బిలి కోటలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే ఆర్.వీ. ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన) ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వాన్ని బేబీనాయన నమోదు చేశారు.ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ బొబ్బిలి పట్టణం మరియు నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు ఇది ఒక భాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు.. ప్రతి ఒక్కరికీ టీడీపీ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలను వివరించి, రాష్ట్ర అభివృద్ధికై టీడీపీ చేసే కృషిని ప్రజలకు అర్థమయ్యేలా తెలిపి సభ్యత్వం పొందేవిధంగా పనిచెయ్యాలని కోరారు.టీడీపీ కార్యకర్తల కృషివలనే పార్టీకి ఇంతటి ఘనవిజయం కలిగిందని, అదే విధంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేవిధంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు చింతల రామకృష్ణ , టీడీపీ జిల్లా ఉపాయక్షులు మడక తిరుపతి , టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబర్కి శరత్ టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కింతలి శ్రీదేవి , మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు గారు, విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి , వాసిరెడ్డి సత్యనారాయణ , తెర్లాం మండల టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట్ నాయుడు , ఎంపీపీ మరియు జడ్పిటిసి సభ్యులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు , బాడంగి మండలం మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ , బొబ్బిలి పట్టణ టీడీపీ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 2024-25 విద్యా సంవత్సరమునకు మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలుకుతూ ప్రిన్సిపాల్ డాక్టర్ వి కిరణ్ కుమార్ సమక్షంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ముఖ్యంగా క్రమశిక్షణ ,విలువలు, పెద్దల ఎడల గౌరవము, కళాశాల పరిస్థితులు ,వసతులు, తెలుసుకునే విధంగా జూనియర్లకు తెలియ చెప్పాలని సూచించారు. ర్యాగింగ్ క్రమశిక్షణ తప్పిన యెడల కఠిన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని తెలియజేశారు.అలాగే అధ్యాపకులు ఫ్రెషర్స్ డే ప్రాముఖ్యత ను తెలియజేస్తూ క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థానానికి తీసుకెళ్తుందని తెలియజెప్పారు.అలాగే ఏపీ ఉన్నత విద్యశాఖ నుండి రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ పి కిరణ్ కుమార్ ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా పదవి చేపట్టిన సందర్భంగా కళాశాల విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు యశ్వంత్, మహేష్, రాజు, కృష్ణంరాజు, క్కు ఝాన్సీ,శశికళ,రేవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యార్థులు వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.అధ్యాపక అధ్యాపకేతర బృందం ప్రిన్సిపాల్ కి అభినందనలు తెలియజేశారు.కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ రత్నభారతి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ బి బిచ్చమ్మ ,డి మాల్యాద్రి వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, డబ్ల్యు ఈ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మి మంగమ్మ, డాక్టర్ సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

సస్పెండెడ్ మీల్స్ / కాఫీ అంటే మీకు తెలుసా?

విశాలాంధ్ర-చోడవరం : పట్టణాల్లో "సస్పెండెడ్" నాగరికత ఇప్పుడిప్పుడే అలవాటు గా మారుతోంది. అస్సలు సస్పెండెడ్ మీల్స్ / కాఫీ అంటే ఏమిటో తెలుసుకుందాం. పేదలకు, అన్నార్తులకు డైరెక్ట్ గా సహాయం అందివ్వలేని సమయాల్లో ఈ సస్పెండెడ్ వెలుగులోకి వస్తుంది. అదేమిటో ఇక్కడ చూద్దాం ఒక రెస్టారెంట్ కౌంటర్ లో డబ్బులు ఇస్తూ ఒక మహిళ, "ఐదు కాఫీ, మూడు సస్పెండెడ్" అంటూ ఐదు కాఫీలకి సరిపడ డబ్బు ఇస్తూ, మూడు కాఫీ కప్పులు తీసుకుని వెళ్ళింది. మరొకరు వచ్చి, "పది కాఫీ, ఫైవ్ సస్పెండెడ్", అని పదికి డబ్బు కట్టి, ఐదు కాఫీలు పట్టుకుపోయాడు. అలాగే మరొకరు, 'ఐదు మీల్స్, రెండు. సస్పెండెడ్ ", అని ఐదు భోజనాలకి డబ్బు కట్టి, మూడు భోజనం ప్లేట్లు తీసుకున్నారు. ఇదేమిటో అర్థం కాలేదా? కాసేపటికి ఒక ముసలాయన, చిరిగిన బట్టలతో కౌంటర్ దగ్గరకు వచ్చి, " ఏమైనా సస్పెండెడ్ 'వున్నాయా అని అడిగాడు. కౌంటర్ లో ఉన్న మహిళ, 'ఎస్' అని, వేడి వేడిగా ఒక కప్పు కాఫీ ఇచ్చింది. ఇంకొక పేదవ్యక్తి వచ్చి. 'ఏనీ సస్పెండెడ్ మీల్స్' అని అడిగిన వెంటనే ఆ కౌంటర్ లో ఉన్న వ్యక్తి ఎంతో గౌరవంతో వేడి వేడి అన్నం పార్సెల్ మరియు నీళ్ళ బాటిల్ చేతిలో పెట్టాడు. పేదరికంలో ఉన్న ముక్కు మొహం కూడా తెలియని మనుషులకు మనసుతో చేసే సహాయం అంట .. ఇదే మానవత్వం . ఈ పద్ధతి ప్రపంచంలో అనేక చోట్ల వ్యాపించింది. మన పట్టణాల్లో కి కూడా రావాలని ఆశిస్తూ... ఇదే తరహాలో చోడవరం లో కూడా 'కమ్యూనిటీ ఫ్రిడ్జ్' పేరుతో సద్భావ టీం ఆధ్వర్యంలో ఇటువంటి సేవలు పేదవారికి, ఆకలి గొన్న వారికి అందుతున్నాయి. మరెందుకు ఆలస్యం, మీరు, మేము, మనందరమూ ఓ చెయ్యి వేసి పేదలను, ఆదుకుందామా మరి.

టీడీపీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం నియోజకవర్గం కార్యాలయమైన అశోక్ బంగ్లాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు శనివారం ఉదయం అశోక్ బంగాళాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆమె పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తదుపరి నియోజకవర్గంలో అన్ని డివిజన్లు మరియు గ్రామాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టేబుల్స్ ద్వారా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయలు వరకు వారికి జీవిత బీమా ఉంటుందని అన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారు వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని ఆమె కొనియాడారు. ఈరోజు నుంచి రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత నమోదు చేసుకొని పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు.

షాపుల అద్దెలు చెల్లించని షాపులు సీజ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పురపాలక సంఘ పరిధిలో గల షాపింగ్ కాంప్లెక్స్ లలో అద్దె బకాయి వున్న షాపులు ను మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ యమ్. వి. నాగరాజు వారి ఆధ్వర్యంలో అరిగంగయ్య షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రెండు షాపులు యజమానులు ఒక్కొక్కరు మూడు లక్షలు చొప్పున బకాయిపడి ఉన్నారు . మునిసిపల్ కార్యాలయం వద్ద నాలుగు షాపులకు చెందిన యజమానులు అద్దె బకాయిలు టుమారో 1 లక్ష 50వేల రూపాయలు చెల్లించకపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్ లలో గల షాపులు సీజ్ చేశారు.

అధికలోడులతో వెళితే ఆటోలపై కేసులు నమోదు

విశాలాంధ్ర-రామభద్రపురం : ఆటోలలో పరిమిత సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోడ్రైవర్లు వెళ్లాలని పార్వతీపురం అసిస్టెంట్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఖాసీం నాయక్ కు అన్నారు. శనివారము తారాపురం దేవుడు చెట్టు వద్ద సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్ రెడ్డి తో కలిసి ఆటోలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా కాశీ నాయక్ మాట్లాడుతూ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమముగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన బీమా, రిజిస్ట్రేషన్, పర్మిట్, ఫిట్ నెస్, పత్రాలు ఉండాలి అని అన్నారు. లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డియమ్ము భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణము సురక్షితంగా ఉంటుందని అన్నారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అన్ని సౌకర్యాలు ప్రయాణికుల కొరకు కల్పించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు చెందిన అసిస్టెంట్ మేనేజర్ కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు చోడవరం లో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలు మొక్కుబడిగా సాగుతూ వున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు పై అర్జీలు అందుకుంటామని ప్రకటించిన రెవెన్యూ అధికారులు లేకుండానే గ్రామ సభలు మమ అనిపించేస్తున్నారు అని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు చెప్పిన నిర్దిష్ట సమయానికి రారని, దిగువ స్థాయి సిబ్బందికి తమ గోడు చెప్పుకున్నా చేయి తడపనిదే రెవెన్యూ సమస్యలు పరిష్కారం జరగటం లేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు జరిపిన రెవెన్యూ రీ సర్వే గ్రామ సభలులో గౌరీపట్నం గ్రామంలో రీ సర్వే మళ్ళీ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రీ సర్వే గ్రామ సభలు లో భూ సంబంధిత, రెవెన్యూ సమస్యలు ప్రజలు అందించిన అర్జీలకు అధికారులు నెలరోజులు కాలపరిమితి లో పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నారు. తెలిపారు. భూ రికార్డులు, సర్వే నెంబర్ సబ్ డివిజన్, పేర్లు తప్పులు, భూ తగాదాలు, అన్నదమ్ముల పంపిణీ, కోర్టు వ్యవహారాలు తదితర అన్ని అంశాలపై అవకాశమున్నంత వరకు రైతాంగ సమస్యలు పరిష్కారం చూపుతామని, లేనిచో ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తామని దాటవేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

స్కానింగ్ కేంద్రాలలో గట్టి తనిఖీలు నిర్వహించాలి

కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో సెక్స్ రేషియో తగ్గడం తో అన్ని స్కానింగ్ కేంద్రాలను పోలీస్, ఆర్.డి.ఓ లు కలసి తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్ తెలిపారు. జిల్లాలో 1000 మంది మగ శిశువులకు 918 మంది ఆడ శిశువులు నమోదు కావడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టింగ్ తప్పా లేక స్కానింగ్ కేంద్రాల్లో తప్పులు జరుగుతున్నాయా అనే విషయాలు పై క్షున్నంగా తనిఖీలు చేసి నివేదికలు అందించాలన్నారు. శనివారం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పిసి పిఎన్ డిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా నమోదు చేసుకున్న విజయనగరం, రాజాం లలో 2 స్కానింగ్ కేంద్రాలకు అనుమతులిచ్చారు. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న 6 కేంద్రాలకు ఆమోదం తెలిపారు. ఈ స్కానింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు ఉన్నదీ లేనిదీ తనిఖీలు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఎం.హెచ్ ఓ డా.భాస్కర రావు, డి సి హెచ్ ఎస్ డా.రాజ్యలక్ష్మి, బొబ్బిలి, చీపురుపల్లి ఆర్.డి.ఓ లు, డి.ఎస్.పి వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన డీఈఓ కు ఎస్ టి యు అభినందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యు మాణిక్యాల నాయుడు కు శనివారం ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జోగారావు, చిప్పాడ సూరిబాబు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు గోవిందరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేట్ ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల కామాక్షి నగర్ బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ పరీక్షలో ప్రభంజనం సృష్టించారు.ఈ పాఠశాల విద్యార్థులు 39 మంది కేట్ ఒలింపియాడ్ లెవెల్ వన్ లో విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్స్ త్రినాథ నాయుడు, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

బీజెపిలో చేరిన వైసీపీ ముఖ్య నాయకులు

కండువా వేసి ఆహ్వానించిన సీఎం రమేష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: విశాఖ వైసీపీ నాయకులు జీవీఎంసీ 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు వైసీపీని వీడి ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి శనివారం అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ సమక్షంలో బీజేపీలో తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ , కార్పొరేటర్ ముమ్మిన దేవుడు కి ముఖ్య అనుచర వర్గానికి బీజేపీ కండువా వేసి సదారంగా పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం ముమ్మనా దేవుడు మాట్లాడుతూ. పెందుర్తి నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి ఎంతో కృషి చేసాను అని పార్టీ తరఫున పెందుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందించాను అన్నారు.రాష్ట్రము లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాను బీజేపీలో చేరడానికి తమ అనుచర వర్గం తో పలు దఫలుగా చర్చించుకొని నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు.